MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com


SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 10-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# నిమ్జ్ అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**మౌలిక సదుపాయాలు, పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**అధికారులకు మరియు కాంట్రాక్టర్ కి ఆదేశాలు**

**నిమ్జ్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష**





# మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

హైదరాబాద్ సచివాలయంలో శనివారం తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బండి రమేష్ ని కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైనందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ భేటీలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూల బొకే అందజేసి, శాలువాతో సన్మానించి బండి రమేష్ ను ఘనంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా సమాజానికి తగిన సేవలు అందించాలని, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కమ్మ వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.




# ధర్మారెడ్డి కాలనీలో ఘనంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**సామాజిక బాధ్యతతో ఈ శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయ**

**టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

కూకట్ పల్లి నియోజకవర్గం, వసంతనగర్ డివిజన్ పరిధిలోని ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సౌజన్యంతో, బండి రమేష్ సహకారంతో, మాకినేని యాకనారాయణ (వినోద్) - విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం అత్యంత విజయవంతంగా ముగిసింది.



# మే 11 నుంచి విద్యా వారోత్సవాలు

**విజయవంతం చేయాలని సీఎస్ రామకృష్ణారావు ఆదేశం**

**ధాన్యం కొనుగోలు, జనగణనపై అధికారులతో సమీక్ష**



## మే 11 నుంచి విద్యా వారోత్సవాలు

**మంచిర్యాల, మే 9 (క్రైమ్ మిర్రర్)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11 నుంచి నిర్వహించనున్న విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో విద్యా వారోత్సవాలు, ధాన్యం కొనుగోలు, రైతు నమోదు, జనగణన అంశాలపై సమీక్ష నిర్వహించారు.సంక్షేమ, రైతు వారోత్సవాల అనంతరం ప్రభుత్వం విద్యా వారోత్సవాలను నిర్వహిస్తోందని సీఎస్ తెలిపారు. ఈ నెల 11 నుంచి 17 వరకు నిర్వహించే కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. విద్యాసంస్థల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, బడిబాట కార్యక్రమం, తల్లిదండ్రుల సమావేశాలు, విద్యా వేడుకలు నిర్వహించాలని ఆదేశించారు.ఎస్సెస్సీ పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల కోసం ప్రత్యేక విద్యా శిబిరాలు, వర్క్‌షాపులు నిర్వహించి ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని, వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించడంతో పాటు గోనె సంచులు, లారీలు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతు నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. జనగణనలో భాగంగా కొనసాగుతున్న స్వీయ గణన ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగుతోందన్నారు. ఇప్పటివరకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లాలో 12 రైస్ మిల్లులు, ఆరు గోదాములను సిద్ధం చేసినట్లు వెల్లడించారు.మే 10 వరకు స్వీయ గణనపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, 11 నుంచి ప్రారంభమయ్యే ఇండ్ల గణన కోసం ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో విద్యా వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహిస్తామని చెప్పారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ బండి రమేష్

**కూకట్ పల్లి, మే 09 (క్రైమ్ మిర్రర్) :** ప్రభుత్వ సహకారంతో పేద కుటుంబాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే విధంగా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనలో కార్పొరేషన్ కీలక పాత్ర పోషించాలని మంత్రి సూచించారు. అవసరమైన ప్రతి సహకారాన్ని ప్రభుత్వం తరపున అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, కమ్మ సమాజ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

ఈ సమావేశం ఆత్మీయ వాతావరణంలో కొనసాగగా, కాంగ్రెస్ నాయకులు, అనుచరులు బండి రమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.



## నిమ్జ్ అభివృద్ధి పనులలో వేగం పెంచాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 09:**జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, ఎక్విప్మెంట్‌ను పెంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్ వర్క్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మౌలిక వసతుల ఏర్పాట్లలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శనివారం కలెక్టర్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.వీరారెడ్డి లతో కలిసి జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిమ్జ్ పరిధిలోని భూముల అభివృద్ధి, సేకరించిన భూముల ప్రస్తుత స్థితి, పెండింగ్ సమస్యలు, స్వాధీనం చేసుకున్న భూముల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు తదితర అంశాలపై టీజీఐఐసీ, నిమ్జ్, రెవెన్యూ మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

అంతకుముందు నిమ్జ్ భూముల మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటివరకు సేకరించిన భూములు, ఇంకా సేకరించాల్సిన భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పరిశ్రమల అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తిచేయాలని తెలిపారు. సేకరించిన భూమిలో చుట్టు పూర్తి స్థాయిలో ఫెన్సింగ్ వేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీరారెడ్డి, జోనల్ మేనేజర్ విఠల్, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, రెవెన్యూ డివిజనల్ అధికారి దేవూజ, సంబంధిత మండలాల తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డి కాలనీలో ఘనంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**కూకట్‌పల్లి, మే 09 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లిలోని వివిధ కాలనీల నుండి సుమారు 230 మంది ప్రజలు తరలివచ్చి ఈ ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు.

### వైద్య సేవలపై ప్రశంసలు

బసవతారకం ఆసుపత్రి వైద్య బృందం రోగులకు ఓపికగా పరీక్షలు నిర్వహించి, వారి సందేహాలను నివృత్తి చేస్తూ అందించిన సేవలు ప్రజల మన్ననలు పొందాయి. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మాకినేని యాకనారాయణ (వినోద్)ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరవింద్ రెడ్డి, తుమ్మ వేణు, చావ శ్రీనివాస్, కిలారు శ్రీనివాస్ బాబు, కామినేని వాసు, సాయితులసి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సేవా కార్యక్రమాల కొనసాగింపుగా, ఈ నెల 17వ తేదీన భగత్ సింగ్ నగర్ ఫేజ్-2, వినాయక మండపం వద్ద జరగనున్న రెండవ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.మాకినేని వినోద్ మాట్లాడుతూ ఈ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన ధర్మారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాలనీ వాసులకు, బసవతారకం ఆసుపత్రి యాజమాన్యానికి, వాలంటీర్లకు ధన్యవాదాలు తెలియజేస్తూ.. భవిష్యత్తులో కూడా మీ అందరి ఆశీస్సులు ఉండాలని కోరారు.

## ప్రధాని మోడీ సభకు హాజరవుదాం--అభివృద్ధిలో భాగమవుదాం- బీజేపీ గోల్కొండ, గోశామహల్ ఇన్‌చార్జి వై.శ్రీధర్

**గండిపేట(క్రైం మిర్రర్):** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం జరగనున్న మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని బీజేపీ గోల్కొండ, గోశామహల్ ఇన్‌చార్జి వై.శ్రీధర్ కోరారు. ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత నిర్మాణానికి కంకణబద్ధులైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి మే 10న తెలంగాణకు వస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రూ.7823 కోట్ల విలువ గల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, మరికొన్నింటిని జాతికి అంకితం చేయనున్నారన్నారు. ఇందులో జహీరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, రూ.3175 కోట్ల విలువ గల గుడెబెల్లేరు నుంచి మహబూబ్‌నగర్ వరకు జాతీయ రహదారి, కాజీపేట-- విజయవాడ మూడో లైన్ రైలు మార్గం, పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్క్ నిర్మాణ పనుల ప్రారంభం వంటివి ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బీజేపీ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ నినాదమే విధానంగా కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా 140 కోట్ల భారతీయుల అభివృద్ధి కోసం నరేంద్రమోడీ పాటుపడు తున్నారన్నారు. మన మోడీ సభకు హాజరవుదాం, అభివృద్ధిలో భాగమవుదాం అని పిలుపునిచ్చారు.



## ఉప్పర్‌పల్లి, హైదర్‌గూడలలో బీజేపీ నాయకుల ప్రచార కరపత్రాల పంపిణీ





### బీజేపీ నాయకులు బొక్క బాల్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ సభను జయప్రదం చేయాలని బీజేపీ నాయకులు బొక్క బాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మోడీ బహిరంగ సభ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేసి సభకు తరలిరావాలని కోరారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ సభను విజయవంతం చేయాలన్నారు. వివిధ కాలనీల ప్రెసిడెంట్లు, రిటైర్డ్ ఉన్నతాధికారులు, కుల సంఘాల పెద్దలను కలిసి తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలు, రాష్ట్రానికి వస్తున్న భారీ పెట్టుబడుల గురించి వివరించారు. వీవీఐపీ ప్రత్యేక ఆహ్వాన పత్రాలను అందజేసి సభకు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు విఠల్ గౌనె, శ్రీకాంత్‌రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పవన్, పలుగుచెరువు నరేందర్, వనపర్తి భూపాల్‌ముదిరాజ్, లింగాల రాకేష్, కరుణాకర్‌గౌడ్, మనోజ్ ఎర్రోళ్ల, సన్న మనోజ్, నవీన్ కొలిపాక, సాయి, మనోజ్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# వేపూర్ గ్రామంలో.. ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు సుంకిరెడ్డి సహకారం

## రూ.1.50లక్షల చెక్కు ఆలయ కమిటీకి అందజేత

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి కల్వకుర్తి మండలం, వేపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ..దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు, సమాజంలో ఐక్యత, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధి మనందరి బాధ్యత, ఇలాంటి పవిత్ర కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

ఆలయ అభివృద్ధికి గతంలో ఇచ్చిన హామీ మేరకు దేవాలయ ధ్వజస్తంభం ప్రతిష్టాపన కోసం రూ. 1.50 లక్షల చెక్కును గ్రామస్తుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ఆలయ అభివృద్ధికి సహకారం



అందించిన సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ రాములు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద బాలయ్య, గానుగట్ల సత్యం, వెంకటయ్య,చిన్న బాలయ్య, పెద్ద లక్ష్మయ్య, కురుమయ్య, చిన్న వెంకటయ్య, గద్ద సాయిలు, చిన్న లక్ష్మయ్య లతో పాటు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ సభకు ఆహ్వాన సందేశం ఆలేరు యువనాయకులు బిరుకూరి ప్రదీప్

**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ సందర్శన - 10వ మే 2026**

**ప్రియ తెలంగాణ ప్రజలు, బీజేపీ కార్యకర్తలు, సహాయోధులు,**

ఆత్మకూరు(ఎం),మే09/క్రైమ్ మిర్రర్: భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మే 10, 2026న హైదరాబాద్‌కు విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా అనేక అభివృద్ధి ప్రాజెక్టులను (సుమారు ?7,800 కోట్ల విలువైన) ప్రారంభించి, ప్రజలకు అంకితం చేస్తారు. అనంతరం పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సందర్శన కేవలం అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం మాత్రమే కాదు – తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పాటు చేసి, 2027 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించాలనే దృఢ సంకల్పంతో కూడిన ముఖ్యమైన అడుగు. మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నట్లు తెలంగాణ కూడా వేగంగా ముందుకు సాగాలనేది మన లక్ష్యం.తెలంగాణ ప్రజలందరూ, ముఖ్యంగా బీజేపీ కార్యకర్తలు, స్వయం సేవకులు,అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ చారిత్రక సభను



విజయవంతం చేయాలి.మన అందరి ఉత్సాహం, ఒక్కట్టు, సమ్మేళనం ద్వారా తెలంగాణ అభివృద్ధి మరియు బీజేపీ విజయ యాత్రకు బలం చేకూర్చాలని ఆలేరు బిజెపి యువనాయకులు బిరుకూరి ప్రదీప్ కోరుతున్నారు.

# మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వార్ల వెంకటయ్య



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి ప్రభుత్వం మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వాళ్ళ వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును శనివారం ఆయన సందర్శించారు. మొక్కజొన్న పండించిన రైతులతో ముఖా ముఖి మాట్లాడారు. జిల్లాలో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాల్ కు రూ. 2400 లు మద్దతు ధర ప్రకటించినప్పటికీ సరైన విధంగా కొనుగోలు జరుపక పోవడంతో రైతులు రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా సాగైన మొక్కజొన్న సగానికి పైన పంట ప్రైవేటు వ్యాపారుల చేతుల్లోకి వెళ్ళిపోతుందని అన్నారు. కొంతమంది దళారులు కమిషన్ ఏజెంట్లు మార్కెట్ అధికారులతో కుమ్మక్కై రైతుల దగ్గర కొనుగోలు చేసినట్లు ప్రభుత్వ మద్దతు ధర పొందుతున్నారని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పులిజాల పరశు రాములు, మండల నాయకులు కోడెల కృష్ణయ్య యాదవ్, వార్ల అశోక్ యాదవ్, కొరపాల తిర్పతయ్య, కావలి చంద్రయ్య, ఉప్పరి సాయిరాం, రైతులు అంజయ్య, చెన్నయ్య, జంగయ్య, పాల్గొన్నారు.



# ఘనంగా మల్లికార్జున్ - అంజలి వివాహ వేడుక దంపతులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో జరిగిన మల్లికార్జున్ – అంజలి వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వివాహ కార్యక్రమానికి మాజీ సూరారం సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వధూవరులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవితాన్ని సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలు ఆత్మీయ వాతావరణంలో సంప్రదాయబద్ధంగా జరిగాయి.

# ఆడబిడ్డ పెళ్లికి పెళ్లి కానుక రూ.50 వేలు ఇచ్చిన సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(తలకొండపల్లి) సర్పంచ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో పేదింటి ఆడబిడ్డ వివాహానికి 50,000 బహుమానం అందిస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ. చీపునుంతల గ్రామంలో శాలిని వివాహానికి సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ.. మాతే రవీందర్ రెడ్డి సహకారంతో ఇచ్చిన పాట ప్రకారం శనివారం రోజు రూ. 50 వేలు అందజేశారు. సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ మాట్లాడుతూ ఎలక్షన్లలో ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలోని నిరుపేద కుటుంబాల ఆడబిడ్డలా పెళ్లి కానుక ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా శాలిని కుటుంబ సభ్యులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మహేష్, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, వార్డు మెంబర్ వంకూరి శ్రీరామ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గోస్కి శ్రీశైలం, పార్టీ నాయకులు ఎర్ర వెంకటరాజు రెడ్డి, గుమ్మడి పెంటయ్య, బత్తుల మల్లేష్ గౌడ్, కాశీం బాబు, శేఖర్ ,నరేష్ రాజు ,తదితరులు పాల్గొన్నారు .

# దైవచింతన తోనే మానసిక ప్రశాంతత

**-రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ అన్నారు. కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామ ఎల్లమ్మ గుడికి శనివారం ఆయన రూ. 15వేలు ఆర్థిక సహాయ సహకారాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధి కోసం తోడ్పాటు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జల్లెళ్ళ పద్మాకృష్ణయ్య యాదవ్, మాజీ మార్కెట్ ఛైర్మెన్ సింగం విజయ్ గౌడ్, ఆలయ కమిటీ ఛైర్మెన్ పాలది రామేశ్వరయ్య, వార్డ్ సభ్యులు పర్వతాలు, గుండయ్య, నాయకులు పాల్గొన్నారు.




## పల్లెర్లలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ తండ మంజుల

**ఆత్మకూరు(ఎం),మే09/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం శనివారం రోజు ప్రజల సౌకర్యార్థం గ్రామంలో చలివేంద్రం ప్రారంభోత్సవం చేసిన సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మచ్చేందర్,ఉపసర్పంచ్ కానుకుంట్ల సారయ్య,కారోబార్ నోముల స్వామి,వార్డు మెంబర్లు సుదర్శన్,రాములు,మణికాంత్, రజిత,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కంసాని మహేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆత్మకూరు(ఎం),మే09/క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం రోజు ఆలేరు యూత్ నాయకులు కంసాని మహేష్ పుట్టిన రోజు సందర్భంగా శాలువతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్, కాసుల భాస్కర్,ఉట్కూరి సురేష్ పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

### బస్సు..కారు ఎదురెదురుగా ఢీ
### కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు మృతి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సిబిఎం కళాశాల సమీపంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు విజయ్ కుమార్ దుర్మరణం పాలయ్యాడు. విషయం తెలుసుకున్న విజయ్ కుమార్ స్నేహితులు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు భారీగా చేరుకొని శోకసంద్రంలో మునిగారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాగర్ కర్నూల్ చౌరస్తా వరకు డాక్టర్ విజయ్ కుమార్ మృతదేహాన్ని శవయాత్ర నిర్వహించి కన్నీటి వీడ్కోలు పలికారు. డాక్టర్ విజయ్ కుమార్ ను రోడ్డు ప్రమాదం రూపంలో కోల్పోవడం బాధాకరమని ఆయన స్నేహితులు పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో వైద్య వృత్తిపరంగా డాక్టర్ విజయ్ కుమార్ ఎంతోమంది నిరుపేద ప్రజలకు వైద్య సేవలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విజయ్ కుమార్ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కాంగ్రెస్‌ది.. ఆర్భాటం బీఆర్ఎస్ ది!

### రూ.85.28 కోట్లతో క్యాతనపల్లి ప్రగతికి మంత్రి వివేక్ శ్రీకారం

### శంకుస్థాపన చేసిన పనులకు మళ్లీ కొబ్బరికాయలు కొట్టడం సిగ్గుచేటు: వోడ్నాల శ్రీనివాస్



**రామకృష్ణాపూర్, మే 9: (క్రైమ్ మిర్రర్)**క్యాతనపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు బీఆర్ఎస్ నాయకులు తమ రంగు పులుముకోవాలని ప్రయత్నించడం హాస్యాస్పదమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ విమర్శించారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో క్యాతనపల్లి మున్సిపాలిటీకి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.85.28 కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు.అమృత్ పథకం కింద రూ.42 కోట్లతో ఇంటింటికీ నల్లా కనెక్షన్లు, డి.ఎం.ఎఫ్టి ద్వారా రూ.10.20 కోట్లతో రోడ్లు డ్రైనేజీల నిర్మాణ పనులు, టి యు ఎఫ్ ఐ డి సి ద్వారా రూ. 10 కోట్ల తో మౌలిక వసతుల అభివృద్ధి, పట్టణ ప్రగతి పనులకు రూ.15 కోట్లతో అంతర్గత రహదారులు, పారిశుద్ధ్య పనులు, రూ 1.80 కోట్లతో సెంట్రల్ లైటింగ్ డివైడర్లు, రూ. 60 లక్షలతో సోలార్ లైట్లు ఏర్పాట, అలాగే రూ.2.80 కోట్లతో క్యాతనపల్లి చెరువు పునరుద్ధరణ, రూ.2.40 కోట్లతో ఓపెన్ జిమ్‌లు, చిన్నారుల ఆట పరికరాలు, రూ.1.20 కోట్లతో హిందూ ముస్లిం క్రైస్తవ స్మశాన వాటికల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు.మంత్రి వివేక్ వెంకటస్వామి ఇప్పటికే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన చోట బీఆర్ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మళ్లీ కొబ్బరికాయలు కొట్టడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. పదేళ్ల పాలనలో అభివృద్ధి చేయలేని వారు ఇప్పుడు కాంగ్రెస్ చేపడుతున్న పనులను తమ ఖాతాలో వేసుకోవాలని చూడడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనన్నారు. అభివృద్ధి పనుల నాణ్యతపై దృష్టి పెట్టకుండా కేవలం క్రెడిట్ కోసం రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో డీసీసీ సెక్రటరీ మహంకాళి శ్రీనివాస్,మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,కౌన్సిలర్లు పుల్లూరి తిరుమల,దాముఖ శిరీష, గుర్రం శ్రీనివాస్,బీమా మల్లేష్ ,కూతురు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

## యాదగిరిగుట్టలో వైభవంగా వివాహ వేడుక

**ఆత్మకూరు(ఎం),మే09/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శనివారం రోజు యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బొమ్మగాని లక్ష్మీప్రసన్న బాలరాజు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో కళకళలాడాలని ఆకాంక్షించారు.



# కామ్రేడ్ నూర్జహాన్ జీవితం స్ఫూర్తిదాయకం

## సీపీఎం రాష్ట్ర నాయకులు



**ఆత్మకూరు(ఎం),మే09/క్రైమ్ మిర్రర్:** సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కార్మికోద్యమ నాయకురాలు కామ్రేడ్ నూర్జహన్ జీవితం స్ఫూర్తిదాయకమని ఆమె మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యురాలు టి.జ్యోతి,జిల్లా కార్యదర్శి ఎండీ జాహింగీర్లు మాట్లాడుతూ అభిప్రాయపడ్డారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో శనివారం రోజు ప్రజానాట్యమండలి రాష్ట్ర మాజీ అధ్యక్షులు వేముల ఆనంద్ జీవిత సహచరి కామ్రేడ్ నూర్జహాన్ సంతాప సభ సీపీఎం సీనియర్ నాయకులు వంటిపెంటి గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. త్యాగం, ఆశయం, ప్రజలపై అచంచలమైన విశ్వాసంతో ఉద్యమాల్లో సమరశీలంగా ముందు వరుసలో నిలబడిన ధీర వనిత అని ఆమె లేని లోటు పుడ్చలేనిది అని అన్నారు.ఈ సంతాప సభలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు,పెద్ది వెంకట్రాములు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నర్సింహా,జక్కిడి నర్సింహా రెడ్డి, ఈర్లపల్లి ముత్యాలు,నాగటి మారన్న, ప్రజా వాగ్గేయకారులు చింతల యాదగిరి,కాకం అంజన్న,పాటల వెంకన్న, చంద్రమౌళి, అమరావతి,శివ, రాము, కామ్రేడ్ నూర్జహన్ పై నివాళి గీతాలు ఆలపించారు. మరియు యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఎం జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,గూడూరు అంజిరెడ్డి, సంగు నరేందర్,గడ్డం వెంకటేష్, మండల నాయకులు వేముల భిక్షం,రచ్చ గోవర్ధన్, నాగయ్య,బుగ్గయ్య,యాదిరెడ్డి, రాంరెడ్డి,హమీద్, స్వామి, సదానంద్,దయానంద్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఆలేరు మున్సిపల్ చైర్పర్సన్పదవ వార్డు కౌన్సిలర్

**ఆత్మకూరు(ఎం),మే09/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ 10 వార్డులోని కుమ్మరివాడ ఈదమ్మ గుడి దగ్గరలో జెసిబీ సహాయంతో కచ్చా కాలువను శుభ్రపరిచేందుకు గాను శనివారం రోజు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ పదవ వార్డు కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు,కౌన్సిలర్స్ వానరాసి మరియమ్మ మార్క్ , పస్థం ఆంజనేయులు,జెట్ట నీరజ సిద్దులు,కోప్షన్ మెంబర్ ఎంఎస్ విజయ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ సాగర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జైనోద్దీన్, కొన్నె మల్లేష్ ,బిళ్ళ సుధాకర్, ఎగ్గిడి బాలరాజు , బందేల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.


## కంచర్ల బలరామ్-మానస వివాహానికి హాజరైన రాష్ట్ర మహిళా కార్పోరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్



**ఆత్మకూరు(ఎం),మే09/క్రైమ్ మిర్రర్:**యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం తేర్యాల గ్రామానికి చెందిన కంచర్ల రేణుక-సిద్ధయ్య దంపతుల కుమారుడి వివాహం హైదరాబాద్లోని కీసర సూర్య కన్వెన్షన్లో శనివారం రోజున జరిగింది.ఈ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్.వీరితోపాటు ప్రముఖులు హాజరయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు(ఎం),మే09/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం లింగరాజు పల్లి, కొరటికల్ వాస్తవ్యులు ఉదయ్ కిరణ్ - మానస మరియుడాక్టర్ రాహుల్ - డాక్టర్ శివానిల వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# కుంభం పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాలో ఆన్లైన్ చేసుకున్న ప్రతి ఒక్క నిరుద్యోగి రేపు నిర్వహించే ఇంటర్వ్యూలలో పాల్గొనాలి





**కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా శనివారం రోజు కుంభం పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళా 2వ రోజు సందర్భంగా వన్ మిలియన్ వన్ బిలియన్ సంస్థ సహకారంతో సుమారు 27 కంపెనీలు రేపు నిర్వహించే జాబ్ మేళాలో పాల్గొనడం కోసం శనివారం రోజు కూడా సుమారు 800 మంది విద్యార్థులు యువకులు నిరుద్యోగులు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నరని కుంభం పౌండేషన్ చైర్మన్ కీర్తి రెడ్డి తెలపడం జరిగింది.ఆదివారం నిర్వహించే ఇంటర్వ్యూలలో దాదాపుగా 2600 మంది ఆన్ లైన్లో రిజిస్ట్రేషన్లు చేసుకున్న ప్రతి నిరుద్యోగి ఆదివారం నిర్వహించే ఇంటర్వ్యూలలో పాల్గొనవలసిందిగా కుంభం పౌండేషన్ చైర్మన్ కీర్తి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ దక్షిణ తెలంగాణ ప్రాంతంలో ఉమ్మడి నల్గొండ జిల్లా భువనగిరి నియోజకవర్గంలో ఎంతోమంది నిరుపేద కుటుంబాలలో ఉన్నతమైన విద్య అభ్యసించినప్పటి కూడా నిరుద్యోగంతో అవస్థలు పడుతూ ఉద్యోగ అవకాశాలు దొరకకపోవడం వల్ల మంచి విద్యార్హతలు నైపుణ్యం కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగి ఉన్న వాళ్లకు సరైన రీతిలో ప్రోత్సాహం దొరకడం లేదనే ఆలోచనతో మా కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వన్ మిలియన్ సంస్థ సహకారంతో ఈ జాబ్ మేళా అన్ని రకాల మౌలిక వసతులతో 150 మంది స్వచ్ఛంద వాలంటీర్లతో విద్యార్థులకు యువకులకు నిరుద్యోగులకు మంచినీటి వసతి భోజన వసతి అన్ని కల్పిస్తూ ముఖ్యంగా ఆదివారం ఇంటర్వ్యూలలో పాల్గొనే విద్యార్థులకు యువకులకు నిరుద్యోగులకు మరియు వారి తల్లిదండ్రులకు భువనగిరి బస్టాండ్ నుండి ఉదయం 7 గంటల నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేపించి న్యూ డైమెన్షన్ స్కూల్ వరకు రవాణా సౌకర్యం కూడా ఉచితంగా కల్పించడం జరుగుతుంది.దేశ వ్యాప్తంగా పలు ముఖ్య కంపెనీల హెచ్ఆర్ లు కూడా ఈఇంటర్వ్యూలలో పాల్గొనడం జరుగుతుంది. వారి ముందట మీ యొక్క నైపుణ్యత కమ్యూనికేషన్ స్కిల్స్ వక్తపరిచి మీరు మంచి ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరుకుంటున్నాను. మీకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కుంభం పౌండేషన్ అండగా ఉంటుందని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోతన ప్రమోద్ కుమార్ ,బాబా ఇన్ఫ్రా డెవలపర్ చైర్మన్ మజీద్ బాబా ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, కౌన్సిలర్ లయిక్ అహ్మద్, బొంతల నరసింహ, షేక్ మజార్ పాషా, బబ్లు ,పడిగెల ప్రదీప్, మజార్, చిక్కుల వెంకటేశం, మంగా ప్రవీణ్, వాసుదేవ, రెడ్డి, వస్తువుల సాయి నిఖిల్ ఏడుమేకల మహేష్, పోత్నక్ సత్య ,శివప్రసాద్, బత్తుల నగేష్, మసూద్, తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడలో ఘనంగా సంస్కృతి ప్లే స్కూల్ రెండవ వార్షికోత్సవం







**వేడుకగా నిర్వహించిన రెండవ వార్షికోత్సవం**

**సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు**

**అరుదైన రాతిపై సరస్వతి విగ్రహావిష్కరణ**

**సంస్కృతి-విలువలకు ప్రాధాన్యం**

**యాక్టివిటీ ఆధారిత లెర్నింగ్ అమలు, సమగ్ర అభివృద్ధి లక్ష్యం**


**ప్రత్యేక ఆఫర్లు ప్రకటించిన యాజమాన్యం**

**బీరంగూడ ప్రజలకు వినియోగించుకోవాలని పిలుపు**

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 09: సంగారెడ్డి జిల్లా ఆమీన్పూర్ మండలంలోని బీరంగూడ పట్టణంలో ఉన్న సంస్కృతి ప్లే స్కూల్ తన రెండవ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం రెండవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పి. సర్వేశ్వర రెడ్డి, ప్రిన్సిపాల్ పి. నిశాంతి రెడ్డి ప్రసంగించారు. ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకుని రెండవ సంవత్సరంలోకి ప్రవేశించామని తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యా బుద్ధులు కలగాలని శ్రీ సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఒక శిల్పితో అరుదైన రాతిపై శ్రీ సరస్వతి అమ్మవారి విగ్రహాన్ని చెక్కించి అవిష్కరించినట్లు తెలిపారు. శనివారం రోజున ఆ విగ్రహానికి సరస్వతి పూజలు నిర్వహించి విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రార్థించినట్లు పేర్కొన్నారు. పాఠశాలలో యాక్టివిటీ ఆధారిత లెర్నింగ్‌ను అమలు చేస్తూనే భారతీయ సంస్కృతి, విలువల బోధనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆధునిక విద్యలో ముందుకు సాగుతున్నప్పటికీ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠ్యాంశాల్లో భాగంగా సంస్కృతి బోధనతో పాటు అనుభవాత్మక విద్యను కలిపి బోధిస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా మే 9 నుంచి మే 13, 2026 వరకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. ఈ ఐదు రోజులలో కొత్తగా చేరే విద్యార్థులకు ఖరీదైన పుస్తకాలు, యూనిఫాం మరియు పాఠశాల ఫీజులో రాయితీలు అందించనున్నట్లు తెలిపారు. బీరంగూడ, ఆమీన్పూర్, కిష్టారెడ్డి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పాఠశాల యాజమాన్యం కోరింది.





# ఘనంగా పంచముఖి హనుమాన్ శోభాయాత్ర

**మందమర్రి టౌన్ మే 09 క్రైమ్ మిర్రర్:** మందమరి పట్టణంలోని పాలచెట్టు పంచముఖి ఆంజనేయ హనుమాన్ శోభాయాత్ర భక్తి, ఉత్సాహాల నడుమ శనివారం ఘనంగా నిర్వహించామని ప్రధాన అర్చకులు కృష్ణకాంత ఆచార్యులు పేర్కొన్నారు.హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు, నిర్వహించిన అనంతరం భారీ శోభాయాత్రను ప్రారంభించారు. దీనిలో మాలధారణ స్వాములు,చిన్నారుల నుంచి వృద్ధుల వరకు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి ప్రపత్తిని చాటుకున్నారు.శోభాయాత్రలో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని అందంగా అలంకరించిన రథంపై ఊరేగింపుగా తీసుకెళ్లారు. డప్పు వాయిద్యాలు, భజనలు, కోలాటాలు, కాషాయ జెండాలతో పట్టణ వీధులన్నీ ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి.జై శ్రీరామ్ జై హనుమాన్" నినాదాలతో మందమరి పట్టణం మార్మోగిపోయింది. వార్డులలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ శోభాయాత్రకు మహిళలు ఆంజనేయ స్వామికి టెంకాయలు కొట్టి,హారతులతో స్వాగతం పలికారు. యువకులు భారీ సంఖ్యలో పాల్గొని క్రమశిక్షణతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు నిర్వాహకులు చల్లని నీరు, పానీయాలు, ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, హనుమాన్ జయంతి వేడుకలు యువతలో భక్తి, దేశభక్తి, ధైర్యసాహసాలను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి సంవత్సరం కంటే ఈసారి మరింత వైభవంగా శోభాయాత్ర నిర్వహించామని హనుమాన్ భక్తులు పేర్కొన్నారు. శాంతియుత వాతావరణంలో ముగిసిన ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, యువత, మహిళలు, హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పునఃప్రారంభం సరికాదు: కమిషనర్ మారుతి ప్రసాద్

**మంత్రి వివేక్ చొరవతో రూ.25 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడి**



**రామకృష్ణాపూర్,మే 09 (క్రైమ్ మిర్రర్)** క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఇప్పటికే శంకుస్థాపన పూర్తి చేసి కొనసాగుతున్న అభివృద్ధి పనులకు మళ్లీ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభో త్సవాలు నిర్వహించడం సరికాదని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవతో మున్సిపాలిటీ అభివృద్ధికి మొత్తం రూ.25 కోట్లు మంజూరైనట్లు కమిషనర్ తెలిపారు. ఇందులో టి.యు.ఎఫ్.ఐ డి.సి కింద రూ.10 కోట్లు, నగరాభివృద్ధి నిధుల కింద రూ.15 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పనులన్నింటికీ ఈ ఏడాది జనవరిలోనే మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు.అయితే, 6వ వార్డులో ఇప్పటికే శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు పనులకు ఈ నెల 8న కొందరు పాలకవర్గ సభ్యులు మళ్లీ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం అభ్యంతరకరమని పేర్కొన్నారు. మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టే కొత్త పనులకు మాత్రమే పాలకవర్గ సభ్యులు ప్రారంభోత్సవాలు నిర్వహించాలని సూచించారు.పట్టణాన్ని శుభ్రంగా, సుస్థిరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని,నాణ్యమైన రోడ్లు, మెరుగైన పారిశుధ్య సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు. మంత్రి మార్గదర్శకత్వంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

# ఉపాధి హామీ రక్షణ కోసం, కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 15 న గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి





## అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

**చౌటుప్పల్, మే 09(క్రైమ్ మిర్రర్):** విబి- జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ను పునరుద్ధరించాలని, ఉపాధి హామీని రక్షించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి ఈనెల 15 దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ సమ్మె (పని బందు) లో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు.

శనివారం చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలోని ఉపాధి హామీ అని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికుల సమస్యలు చెప్పలేనన్ని ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. రోజు రెండు మూడు కిలోమీటర్లు పని కోసం నడిచిపోవడం, పని అయిపోయిన తర్వాత ఎర్ర టెండలు ఇంటికి నడిచి రావడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొని వడదెబ్బకు గురవుతున్నారని అన్నారు. పని ప్రదేశంలో ఈ కేవైసీ పేరుతో గంటల తరబడి ఫోటోలు తీయడం ఆ ఫోటోలు రాకపోతే తిరిగి ఇంటికి పోవడం జరుగుతుందని అన్నారు. మరోపక్క తాగడానికి నీళ్లు లేకపోవడం, నీడ కోసం టెంట్ లేకపోవడం, ఓ.ఆర్. ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు లేకపోవడం వల్ల కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. చేసిన పనికి వారం వారం డబ్బులు ఇవ్వకపోవడం, కూలీ ఎంత వస్తుందో తెలియజేసి పే స్లిప్ కూడా ఇస్తలేరని ఆరోపించారు. ఈ సమస్యలన్నింటిని తక్షణం పరిష్కరించాలని, ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, ప్రతి కార్మికుడికి తట్ట, పార, గడ్డపార, గొడ్డలి లాంటి పనిముట్లు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలనే డిమాండ్ల సాధన కోసం ఈనెల 15 గ్రామీణ సమ్మె (ఉపాధి హామీ పని బందు) లో ఉపాధి హామీ కార్మికులు లక్షలాదిగా పాల్గొనాలని నర్సింహ కొరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి, ప్రభుత్వ భూములు సేద్యం చేసుకుంటున్నా వ్యవసాయ కూలీలకు, పేదలకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ల సాధన కోసం ఈనెల 13 న చౌటుప్పల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలో కూడా వ్యవసాయ కార్మికులు, పేదల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు మానే సాలయ్య, సహాయ కార్యదర్శి రాపోతు పద్మ, మండల నాయకురాలు చెరుకు లక్ష్మమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ చినగొని అనిత, కార్మికులు జంగమ్మ, సత్తమ్మ, పద్మ, కమలమ్మ, బుచ్చమ్మ, జయలక్ష్మి, కలమ్మ, అశోక్, సంతోష, జయమ్మ, పూలమ్మ, మహంకాళి, లావణ్య, జ్ఞానేశ్వరి, అంజమ్మ, జయమ్మ, అనిత, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ కేసుల్లో వేగవంతమైన చికిత్స అవసరం

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 9:-** వైద్య రంగంలో అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, న్యూరో, గుండె సంబంధిత సమస్యలపై వైద్యులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఐకాన్ హాస్పిటల్ నల్గొండ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో సిఎంఈ (కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐఎంఈ సెక్రటరీ డాక్టర్ జానకిరాములు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ రవిశంకర్ (కార్డియాలజీ), డాక్టర్ సాయి మౌనిక (న్యూరో విభాగం), డాక్టర్ లావణ్య (అనస్థీషియా) అత్యవసర వైద్య పరిస్థితుల్లో వైద్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆధునిక చికిత్సా విధానాలపై సమగ్రంగా



వివరించారు.గుండెపోటు, స్ట్రోక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన చికిత్స ఎంత కీలకమో స్పీకర్లు ఉదాహరణలతో వివరించారు. అలాగే అత్యవసర సమయాల్లో వైద్య సిబ్బంది సమన్వయం, రోగి ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ శశాంక్, డాక్టర్ ప్రదీప్,డాక్టర్ త్రిషులు రెడ్డి,డాక్టర్ శ్రీరామ్ రాజా, డాక్టర్ జమాల్ షేక్‌తో పాటు మిర్యాలగూడ మార్కెటింగ్ టీం సభ్యులు రాజిరెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు. ఐకాన్ హాస్పిటల్ మార్కెటింగ్ టీం సభ్యులు జానేశ్వర్, ప్రవీణ్ రెడ్డి, గణేష్, వెంకన్న, నాగరాజ్ తదితరులు హాజరయ్యారు.




# కార్మిక నాయకుడు రవి ని సన్మానించిన యూనియన్ నాయకులు

**కూకట్ పల్లి, మే 09 (క్రైమ్ మిర్రర్) :**హైదర్ నగర్ లో భవన నిర్మాణ కార్మికులు నూతన యూనియన్ ఏర్పడ్డ సందర్భంగా బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిని యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలని అన్నారు. నిరంతరం కార్మికులు పక్షాన తాను ఉంటానని అన్నారు. సహకరిస్తున్న కార్మికులకు నాయకులకు ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమం లో కార్మిక నాయకులు, అనిల్, సుదర్శన్, జగన్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలపై జీఎస్టీ రద్దు చేయాలి

### భక్తుల మనోభావాలను గౌరవించాలి

### : కాంగ్రెస్ నాయకుడు గాదె శివ



**కూకట్ పల్లి, మే 09 (క్రైమ్ మిర్రర్) :** హిందూ దేవాలయాల్లో దర్శనం, అర్చనలు, కొబ్బరికాయలు కొట్టడం వంటి ఆధ్యాత్మిక ఆచారాలపై జీఎస్టీ లేదా ఇతర పన్నులు విధించడం పట్ల భక్తుల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె శివ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మోడీ సార్, హిందూ దేవాలయాల్లో దర్శనం, అర్చనలు, కొబ్బరికాయలు కొట్టడంపైనా పన్నులు వేస్తే సాధారణ భక్తుడు ఎలా భక్తి చేయగలడు? హిందూ సోదరుల మనోభావాలను గౌరవించి దేవాలయాలపై జీఎస్టీ విధానాన్ని పునరాలోచించాలి” అని కోరారు. దేవాలయాలు వ్యాపార కేంద్రాలు కాదని, అవి భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలని ఆయన పేర్కొన్నారు. ఇతర మత ప్రార్థనా స్థలాల విషయంలో ఇలాంటి పరిస్థితులు కనిపించకపోతే, హిందూ దేవాలయాలపై మాత్రమే పన్నుల భారం పడుతోందనే భావన భక్తుల్లో కలుగుతోందన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేవలం హిందుత్వ పేరుతో రాజకీయాలు చేసే బిజెపి నాయకులు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని గాదె శివ సూచించారు. హిందూ భక్తుల మనోభావాలను గౌరవిస్తూ దేవాలయాలపై జీఎస్టీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.





# గౌతమ్‌నగర్ ఓటర్ల సమస్యపై అధికారులను కలిసిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, మే 09 (క్రైమ్ మిర్రర్) :** మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్‌నగర్, పైప్‌లైన్ రోడ్డు ప్రాంతానికి సంబంధించిన 16 పోలింగ్ బూత్‌లు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వెరిఫికేషన్‌లో భాగంగా 2002 సంవత్సరం ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం వల్ల తొలగింపునకు గురైన విషయం వెలుగులోకి వచ్చింది. 2002 ఓటరు జాబితాలో బూత్ నం. 351 నుండి 366 వరకు గల 16 బూత్‌లు లేకపోవడంతో ప్రస్తుతం గౌతమ్‌నగర్‌లో నివసిస్తున్న వేలాది మంది ఓటర్ల పేర్లు జాబితా నుండి గల్లంతయ్యాయి. ఈ విషయమై గౌతమ్‌నగర్‌వాసులతో కలిసి మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గురువారం డిప్యూటీ కమిషనర్ డాక్యు నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ “గౌతమ్‌నగర్ కాలనీ ఉద్భవించినప్పటి నుండి ఈ ప్రజలందరూ ఇక్కడే స్థిర నివాసం ఉంటున్నారు. గత 20 ఏళ్లుగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న వీరి పేర్లు 2002 జాబితా పేరుతో తొలగించడం అన్యాయం. ఓటు హక్కు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ 16 బూత్‌లను



పునరుద్ధరించి, ప్రజలకు ఓటు హక్కు కల్పించాలి” అని డీసీ ని కోరారు. దీనిపై స్పందించిన డీసీ, “ఈ అంశం జోనల్ కమిషనర్ పరిధిలోనిది. జోనల్ కమిషనర్ తో చర్చించి, నిబంధనల ప్రకారం సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అడ్వకేట్ మసూద్, సలావుద్దీన్, జహీర్, నషూ ఖాన్, ఖలీల్, కలీం, జావేద్, జాఫర్ పాల్గొనారు.

# దీనబంధు కాలనీ లో వైయస్సార్ విగ్రహాన్ని ఢీకొట్టిన కారు

### దెబ్బతిన్న వైఎస్ఆర్ విగ్రహం...

### ఆగ్రహం వ్యక్తం చేసిన వైఎస్ఆర్ అభిమానులు

**కూకట్ పల్లి, మే 09 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని దిన బంధు కాలనీ చౌరస్తాలో ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని శనివారం గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. దీంతో వైయస్సార్ అభిమానులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఈ ఘటనపై జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో వైయస్సార్ అభిమానులు ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐ వెంకటేశం వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సిసి ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు జరిపి వైయస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ అభిమాని ఆనంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుల శివకుమార్, శ్రీధర్ పటేల్, ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ఎస్ పరశురాం, బాలు వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** ప్రదాని నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. బాలాపూర్ చౌరస్తా లోని లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయంలో మోదీ సభకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అర్చన, హారతితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ శ్రేణులకు ప్రతి బూత్ స్థాయి నుండి కార్యకర్తలు, అభిమానులకు పాత, కొత్త తేడా లేకుండా అందరికీ సమాచారం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్, బీజేపీ నేత ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ విజయకుమార్, బీజేపీ నేతలు జోరాల ప్రభాకర్, రాజేష్ రెడ్డి, భూషణం, రవీందర్, జమర్దన్, రామిడి శేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సురేష్ కుమార్, పెద్దింటి సుధాకర్, రవికుమార్, లక్ష్మణరాజ్ బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా శిర్గమల్ల కిషోర్ వివాహ వేడుకలు

### ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా మాజీ ఎమ్మెల్యే లు

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రంలోని ఆర్కే గార్డెన్స్ లో ఓయు బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కిశోర్ – సైదమ్మ ల వివాహం వైభవంగా జరిగింది.తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్,మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,బిఆర్ఎస్వి ట అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ లు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.,వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి, నలపరాజు రమేష్,వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు



# ప్రధాని మోడీ సభ విజయవంతం కావాలని మణికొండ పోచమ్మ దేవాలయంలో మంగళ హారతి పూజలు





**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రధాని నరేంద్రమోడీ భారీ బహిరంగ సభ విజయవంతం కావాలని మణికొండ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మణికొండ పోచమ్మ దేవాలయంలో మంగళ హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సి.హెచ్.ఇందిరా, మాజీ కౌన్సిలర్ శ్వేతారవికాంత్‌రెడ్డి, సుజాత, రవికాంత్‌రెడ్డి, రాజేష్, శ్రీనురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులంతా ఐక్యమత్యంతో ఉంటూ అభివృద్ధి చెందాలి

**రాజేంద్రనగర్ పాస్టర్ సుందర్‌పాల్**

**గండిపేట(క్రైం మిర్రర్):** క్రైస్తవులంతా ఐక్యమత్యంతో ఉంటూ బలపడాలని రాజేంద్రనగర్ పాస్టర్ సుందర్‌పాల్ అన్నారు. శివరాంపల్లిలో క్రిస్టియన్ క్లెర్జీ, పాస్టర్లు, సంఘ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి సంబంధించిన పథకాలను విస్తరించాలని ప్రభుత్వాన్ని కోరారు. మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలలో క్రైస్తవ విద్యార్థులకు తగినంత అడ్మిషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం 100 మంది క్రైస్తవ విద్యార్థులకు రూ.20 లక్షల చోప్పున సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ఇవ్వాలని, దీని ద్వారా విదేశీ విద్యకు అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. చర్చిల నిర్మాణం, పునరుద్ధరణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని, క్రైస్తవ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందించాలన్నారు. క్రిస్మస్ వేడుకలకు ప్రభుత్వం నుంచి నిధులు పెంచాలన్నారు. హెచ్‌ఎండిఏ పరిధిలో క్రైస్తవుల కోసం శ్మశానవాటికల కేటాయింపు అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించారు. హెచ్‌ఎండిఏ



పరిధిలో తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో ఒక్కో ప్రాంతానికి కనీసం 10 ఎకరాల చోప్పున శ్మశానవాటికల కోసం భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం శ్మశానవాటికల కోరత కారణంగా క్రైస్తవులు అంత్యక్రియల సమయంలో తీవ్ర ఇబ్బదులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. మంచి, చెడు సమయాల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని పేర్కొంటూ తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సహఖరించాలని కోరారు. ఈ సమావేశంలో క్రైస్తవ సంఘం సభ్యులు, పాస్టర్లు పాల్గొన్నారు.

# నరేంద్రమోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**దేశం కోసం మోడీ... మోడీ కోసం మనం**

**- రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయ కార్యదర్శి సాబాద విజయ్‌కుమార్**

**గండిపేట(క్రైం మిర్రర్):** నరేంద్రమోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం అని రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయ కార్యదర్శి సాబాద విజయ్‌కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత నిర్మాణానికి కంకణబద్ధులైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి మే 10న తెలంగాణకు వస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రూ.7823 కోట్ల విలువ గల పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, మరికొన్నింటిని జాతికి అంకితం చేయనున్నారన్నారు. ఇందులో జహీరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, రూ.3175 కోట్ల విలువ గల గుడెబెల్లేరు నుంచి మహబూబ్‌నగర్ వరకు జాతీయ రహదారి, కాజీపేట--విజయవాడ మూడో లైన్ రైలు మార్గం, పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్క్ నిర్మాణ పనుల ప్రారంభం వంటివి ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బీజేపీ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. తెలంగాణ అభివృద్ధి పట్ల



అమితమైన నిష్ఠ, నిబద్ధత చూపుతున్న ప్రధానమంత్రికి మనస్ఫూర్తిగా సాధర స్వాగతం పలుకుదాంన్నారు. నరేంద్ర మోడీకి కృతజ్ఞతగా నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభలో తెలంగాణ రంగారెడ్డి జిల్లా సకలజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వికసిత్ భారత్ లో తెలంగాణ భాగ్యస్వామ్యం సముచితంగా ఉండేలా నరేంద్ర మోడీకి మద్దతు పలికి మన అభివృద్ధి ఆకాంక్షను దేశానికి చాటి చెబుదాన్నారు.

# ప్రజల మంచినీటి సమస్యపై బీఆర్ఎస్ నిర్వహించే వాక్ ఫర్ వాటర్ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి

**- మణికొండ, నెక్నాంపూర్ బీఆర్ఎస్ నాయకులు**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల నీటి ఎద్దడి కష్టాన్ని అధికారులు పట్టించుకోకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందులపై బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పోరుకు సిద్ధమైయ్యారని మణికొండ, నెక్నాంపూర్ బీఆర్ఎస్ నాయకులు అన్నారు. నిర్వహించ తలపెట్టిన వాక్ ఫర్ వాటర్ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్‌లలో దిన దినం భూగర్భ జలాలు తీవ్రంగా తగ్గిపోవడం జరుగుతుందన్నారు. జలమండలి ద్వార పైపులైన్ తాగునీటి సరఫరా కూడా తీవ్ర కోరతకు గురవుతున్న నేపధ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ కార్తీక్‌రెడ్డి నాయకత్వంలో వాక్ ఫర్ వాటర్ కార్యక్రమాన్ని మే 17వ తేదీన ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు



నెక్నాంపూర్ చింతచెట్టు బటర్ ఫ్లై కూడలి నుంచి మర్రిచెట్టు కూడలిలోని జలమండలి కార్యాలయం వరకు శాంతియుత వాక్ ఫర్ వాటర్ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. నీరు మన దైనందిన జీవితానికి అత్యంత అవసరమైన వనరు, నీరు లేకుండా జీవనం అసాధ్యమన్నారు. అందువల్ల రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ముఖ్యంగా భారీ నీటి బిల్లులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, మహిళలు, మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్ల నివాసితులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని నీటి సమస్యపై తమ గొంతును వినిపించాలన్నారు. ఈ వాక్ ఫర్ వాటర్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మణికొండ, నెక్నాంపూర్ డివిజన్‌ల సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వట్టినాగులపల్లిలో ఇరిగేషన్ శాఖ అధికారులతో ప్రజల సమావేశం





**గండిపేట(క్రైం మిర్రర్):** నీటి పారుదల శాఖ ప్రగతి పథకం ఆధ్వర్యంలో వట్టినాగులపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ వార్డు ఆఫీస్ వద్ద ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ సురేష్‌బాబు, డిప్యూటీ రామా, ఏఈఈ నరేందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు. గౌన్ చెరువు, ఎర్రకుంట, తూముకుంట, కొత్త చెరువులపై చెరువులోకి రావాల్సిన వర్షపు నీరు ఆయా చెరువులకి ఎక్కడెక్కడ కబ్జాలు జరిగాయి అనేవాటిపై ఆరా తీశారు. అలాగే తక్షణమే దాని పైన ఇన్‌స్పెక్షన్ చేసి ఆ చెరువులకు ఉన్నటువంటి వాన కాలువలు, తూములు అలాగే అలుగులు ఇన్‌స్పెక్షన్ చేయడం జరుగుతుందన్నారు. అతి తొందరలో చెరువులకు పరిష్కారం చేస్తామని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వట్టినాగులపల్లి గ్రామ పెద్దలు మేకల ముత్యంరెడ్డి, చుక్కయ్యగారి రాఘవరెడ్డి, గోలియా తారాసింగ్, చిగురు బాలరాజ్‌ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, బుడాల దర్శన్‌ముదిరాజ్, కుమ్మరి శేఖర్, బుడాల అరుణ్‌ముదిరాజ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ మండలంలో విద్యా వారోత్సవాలు



**గండిపేట(క్రైం మిర్రర్):** స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల పరిధిలో ఈ నెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రాజేంద్రనగర్ మండల విద్యాధికారి కె.శంకర్‌రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ తేదీన ఫౌండేషన్ డే కార్యక్రమాలు, 12వ తేదీన పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షల కోసం రివిజన్ కార్యక్రమాలు, 13వ తేదీన నియోజకవర్గ స్థాయిలో పాఠశాల విద్యా నిర్వహణపై సర్పంచ్‌లకు సదస్సులు, 14వ తేదీన ప్రొఫెశ్రీసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం, 15వ తేదీన గ్రంథాలయ నిర్వహణ కార్యక్రమాలు, 16వ తేదీన ఆర్ట్స్ అండ్ కల్చరల్ కార్యక్రమాలు, 17వ తేదీన విద్యార్థుల విజయోత్సవాలు మండలంలోని ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.